పత్తి మొలకెత్తలేదని రైతు ఆత్మహత్య

నిర్మల్ జిల్లాలో ఘటన

సంతోష్ (ఫైల్)

పెంబి, జూలై 3 : పత్తి మొలకెత్త లేదని ఓ గిరిజన రైతు ఆత్మ హత్య చే సుకున్నాడు. పోలీ సుల కథనం ప్ర కారం.. నిర్మల్ జిల్లా పెంబి మండ లం యాప ల్‌గూడకు చెందిన అర్క సంతోష్ (28) తనకున్న ఎక రంతోపాటు మరో నాలుగెక రాలు కౌలు కు తీసుకుని పత్తి వేశాడు. ఇటీవల కురిసిన వర్షాలకు విత్తనాలు మొలకెత్తలేదు. దీంతో పెట్టుబడి నష్టపోయా నని మనస్తాపం చెందాడు. మంగళవారం సాయంత్రం గ్రామ శివారు లోని కడెం వాగు ఒడ్డున సంతోష్ పురుగుమందు తాగా డు. కుటుంబ సభ్యు లకు తెలియడంతో వెంటనే సంతోష్‌ను నిర్మ ల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మంగళ వారం అర్ధరాత్రి మృతి చెందా డు. ఓ వైపు పెట్టుబడి భారం.. మరోవైపు పేదరికం తోడు కావడంతో బలవన్మరణానికి పాల్పడి నట్టు తెలుస్తున్నది. ఈయనకు భార్య, కొడుకు, కూతు రు ఉన్నారు.

యాదాద్రి కలెక్టరేట్ ఎదుట దివ్యాంగుల ధర్నా

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తమ పింఛన్ రూ.6 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ బుధ వారం యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ ఎదుట వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో దివ్యాంగులు ఆందోళ నకు దిగారు. కలెక్టరేట్ ఎదుట బైఠా యించి, ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఆసరా పెన్షన్లకు ఆదాయ పరిమితి విధించే జీవో 13ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

- యాదాద్రి భువనగిరి, నమస్తే తెలంగాణ

తాగుబోతు భర్త వేధింపులు

- **ముగ్గురు కూతుళ్లతో కలిసి మహిళ ఆత్మహత్యాయత్నం**
- **చికిత్స పొందుతూ తల్లీకూతురు మృతి**
- **మరో ఇద్దరు కూతుళ్ల పరిస్థితి విషమం**

కాగజ్‌నగర్, జూలై 3: ఇంట్లో భర్త వేధిం పులు భరించలేక ఓ మహిళ తన ముగ్గురు కూతుళ్లతో కలిసి సోమవారం పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ద వాఖానలో చికిత్స పొందుతూ పరిస్థితి విష మించి తల్లి, ఓ కూతురు బుధవారం మృతి చెందారు. మరో ఇద్దరు కూతుర్ల పరిస్థితి విష మంగా ఉంది. ఈ ఘటన కుమ్రంభీం ఆసిఫా బాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని గజ్జి గూడలో చోటుచేసుకుంది. చిలుకూరి ప్రతాప్ మద్యానికి బానిసై తరచూ భార్య అనితతో గొడవపడేవాడు. వేధింపులు తీవ్రమవడంతో సోమవారం కూతుళ్లు లక్ష్మి, రమ్య, ఐశ్వర్యతో కలిసి అనిత పురుగుల మందు తాగి ఆత్మహ త్యకు యత్నించింది. గమనించిన గ్రామస్థు లు వారిని కాగజ్‌నగర్‌లోని ప్రైవేట్ దవాఖా నకు తరలించారు. పరిస్థితి విషమించి తల్లి అనిత(45), కూతురు రమ్య(16) మృతి చెందారు. మెరుగైన వైద్యం కోసం లక్ష్మి, ఐశ్వ ర్యను హైదరాబాద్‌కు తరలించారు. కేసు నమోదు చేసినట్టు రూరల్ సీఐ రాంబాబు, ఈస్గం ఎస్సై రామన్‌కుమార్ తెలిపారు.

లోన్ యాప్ వేధింపులకు ఒకరు మృతి

పోలీసుల వేధింపుల వల్లేనని ప్రచారం

జయశంకర్ భూపాలపల్లి, జూలై 3 (న మస్తే తెలంగాణ): లోన్ యాప్ వేధింపులకు ఓ యువకుడు బలయ్యాడు. ఈ ఘటన జ యశంకర్ భూపాలపల్లిలో చోటుచేసుకున్నది. సీఐ నరేశ్ కథనం ప్రకారం.. భూపాలపల్లికి చెందిన గుత్తికొండ రాము (34), గౌతమి దంపతులు. రాము ఆన్‌లైన్ బెట్టింగ్‌లతో అ ప్పుల పాలై లోన్ యాప్‌ల ద్వారా రూ. 8 లక్ష లకు పైగా రుణం తీసుకున్నాడు. రాము అప్పు చెల్లించడం లేదని లోన్ యాప్‌కు చెందిన వారు మంగళవారం అతని సెల్ కాంటాక్ట్ నంబర్లకు అశ్లీల బొమ్మలు పంపిం చారు. రాము భార్య గౌతమికి విషయం తెలి యజేయగా ఆమె భూపాలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మనస్తాపం చెందిన రాము కలికోటపల్లికి చెందిన తన మేనమామ ఇంట్లో ఉరి వేసుకున్నాడు. కాగా, రెండు రోజుల క్రితం జరిగిన ఓ గొడవలో రాము కానిస్టే బుల్ చొక్కా పట్టుకోవడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే రాము పోలీసుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నా డని, సూసైడ్ నోట్ కూడా రాశాడని ప్రచారం జరుగుతున్నది.

ఐదేండ్లలోనే అతి తక్కువగా ధాన్యం కొనుగోలు

మొదటిపేజీ తరువాయి...

కేవలం 48 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2019-20 నుంచి ఏటేటా ధా న్యం కొనుగోళ్ల పరిమాణం పెరుగుతూ వ చ్చింది. మొదటిసారిగా ఈ యాసంగి సీజన్ లో కొనుగోళ్లు తగ్గినట్టు తెలుస్తున్నది. ఇందు కు ప్రభుత్వ, పౌరసరఫరాలశాఖ వైఫల్యమే కారణమన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఐదేండ్ల కనిష్ఠానికి కొనుగోళ్లు

రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు ఐదేళ్ల కనిష్ఠా నికి పడిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. ఈ పరిస్థితి చూస్తుంటే మళ్లీ ఉమ్మడి రాష్ట్ర పరిస్థి తులు వస్తాయా? అన్న సందేహాలు రేకెత్తుతు న్నాయి. సాగునీటి సౌకర్యం లేకపోవడంతో 2018-19 వరకు కూడా వరి తక్కువగానే సాగయ్యేది. అప్పటివరకు కూడా ధాన్యం కొ నుగోళ్లు 37 లక్షల టన్నులు మించలేదు. కానీ 2019-20 నుంచి పరిస్థితి పూర్తిగా మారిపో యింది. ఆ ఏడాది పౌరసరఫరాల సంస్థ చరి త్రలో మొదటిసారిగా 64.16 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. ఆ తర్వాత 20 20-21లో రికార్డును సృష్టించింది. కరోనా విజృంభిస్తున్నప్పటికీ ఏకంగా 92.28 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. ఇది ఉమ్మడి ఏపీలో చరిత్రలో కూడా సాధ్యం కా లేదు. ఇక 2021-22లో కేంద్ర ప్రభుత్వం

యాసంగిలో వరిసాగు, ధాన్యం కొనుగోళ్లు, చెల్లింపుల వివరాలు...

సంవత్సరం	సాగు విస్తీర్ణం (లక్షల ఎకరాల్లో)	కొనుగోలు (లక్షల టన్నుల్లో)	రైతులకిచ్చిన మొత్తం (రూ.కోట్లలో)
2014-15	12.23	13.25	1,855
2015-16	7.35	8.44	1,223
2016-17	23.20	37.22	5,633
2017-18	22.61	35.81	5,690
2018-19	18.34	37.05	6,555
2019-20	39.31	64.16	11,763
2020-21	52.78	92.28	17,405
2021-22	35.84	50.39	9,865
2022-23	56.44	65.82	13,531
2023-24	50.59	48.00	10,547

వరి సాగుపై ఆంక్షలు పెట్టినా.. కొనుగోళ్లు 50.39 లక్షల టన్నులకు చేరింది. నిరుడు 65.82 లక్షల టన్నులు కొనుగోలు చేసింది. కానీ 2023-24లో మళ్లీ తగ్గుదల నమోదైం ది. కాంగ్రెస్ ప్రభుత్వం 48 లక్షల టన్నులతో సరిపెట్టింది. గతేడాదితో పోల్చితే ఏకంగా 18 లక్షల టన్నుల ధాన్యం కొనుగోళ్లు తగ్గాయి.

వరి సాగు తగ్గకపోయినా.. కొనుగోళ్లు తగ్గినై

నిరుటితో పోల్చితే వరి సాగులో పెద్దగా తగ్గుదల లేకపోయినప్పటికీ ధాన్యం కొను గోళ్లు మాత్రం భారీగా తగ్గడం సందేహాలను రేకెత్తిస్తున్నది. గత యాసంగిలో 56.44 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. మొన్నటి యాసంగిలో 50.59 లక్షల ఎకరాల్లో సాగైంది. వరి సాగు 5.85 లక్షల ఎకరాలు తగ్గగా.. ధాన్యం కొను గోళ్లు 18 లక్షల టన్నులు తగ్గింది.

రైతులకు రూ. 3వేల కోట్ల నష్టం

గత యాసంగిలో 65.82 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసిన బీఆర్ఎస్ ప్రభు త్వం రైతులకు రూ.13,531 కోట్లు చెల్లిం చింది. ఈ యాసంగిలో 48 లక్షల టన్నుల ధా న్యం కొనుగోలు చేసిన కాంగ్రెస్ సర్కారు రైతు లకు రూ.10,547 కోట్లు చెల్లించింది. అంటే గత యాసంగితో పోల్చితే రైతులకు రూ. 3వేల కోట్ల చెల్లింపులు తగ్గడం గమనార్హం.

ప్రభుత్వ వైఫల్యం.. రైతులకు నష్టం

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులకు నష్టం జరిగిందనే వాదనలు వినిపి స్తున్నాయి. యాసంగిలో కొనుగోలు లక్ష్యం 75 లక్షల టన్నులు కాగా కొన్నది కేవలం 48 లక్షల టన్నులు మాత్రమే. ఇది ప్రభుత్వ వైఫ ల్యమేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నా యి. వరి కోతలు మొదలైనప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకుండా ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరించింది. అకాల వర్షాలతో ధాన్యం తడుస్తున్నప్పటికీ కొనుగో ళ్లలో వేగం పెంచలేదు. దీంతో రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించారు. తక్కువ ధరకే విక్రయించి నష్టాలను మూటగట్టుకున్నారు.

వరి సాగు.. రికార్డులు బ్రేక్

నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చెరువులకు పూర్వవైభవం తీసుకురావడంతోపాటు కాళే శ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రాష్ట్ర వ్యవసాయ రంగానికి సాగునీటి గోసను తీర్చారు. అప్పటి వరకు అత్తెసరుగా సాగిన వరి సాగు.. 2019-20 నుంచి దూసుకెళ్లింది. ఏడాదికేడాది పెరు గుతూ పోయింది. ఒక ఏడాది వరిసాగులో తెలంగాణ ఆల్‌టైం రికార్డును సృష్టించింది.

మరో నేత కార్మికుడి ఆత్మహత్య

- **ఉపాధి కరువై.. బతుకు బరువై**
- **సిరిసిల్లలో సైజింగ్ కార్మికుడి బలవన్మరణం**

రాజన్న సిరిసిల్ల, జూలై 3 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కరువై.. బతుకమ్మ చీరల ఆర్డర్లు లేక సిరిసిల్ల వస్త్రపరిశ్రమ సంక్షో భంలో చిక్కుకుపోతుండగా.. నేతన్నలు బలవన్మరణాల బాట పడుతున్నారు. తాజాగా బుధవారం మరమగ్గాల అను బంధ పరిశ్రమైన సైజింగ్‌లు నడవక ఓ కార్మికుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బాధిత కుటుంబస భ్యుల కథనం ప్రకారం.. సిరిసిల్లలోని బీవైనగర్‌కు చెందిన పల్లె యాదగిరి (46)కి భార్య మంజుల, కూతుళ్లు లహరి, నిహారిక ఉన్నారు. మూడేండ్ల క్రితం పెద్ద కూతురి వివాహం చేశాడు. చిన్న కూతురు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నది. కొన్నేండ్లుగా సైజింగ్‌లో బీములు నింపే పనిచేస్తున్న ఆయనకు కొద్దిరోజులుగా పనికరువైంది. ఓ వైపు పనిలేక.. మరో వైపు కూతురి పెండ్లికి చేసిన అప్పులు తీర్చలేక ఇంట్లో తరచూ కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరుగుతు న్నాయి. ఈ క్రమంలో భార్య మంజుల పుట్టింటికి వెళ్లిపోవడంతో యాదగిరి తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. బుధ వారం ఉదయం ఇంట్లో దూలానికి ఉరే సుకున్నాడు. విషయం తెలియడంతో భార్య ఇంటికి చేరుకొని గుండెలవిసేలా రోదించింది. ఉపాధి దెబ్బతినడం వల్లే తన భర్త చనిపోయాడని వాపోయింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కేసీఆర్ సర్కారు కల్పించిన బీమాలో యాదగిరి పేరు నమోదు చేసుకున్నట్టు చేనేత జౌళీశాఖ అధికారులు తెలిపారు.

తలకు పెన్ను గుచ్చుకున్న చిన్నారి మృతి

రియాన్షిక (ఫైల్)

భద్రాచలం, జూలై 3: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని సుభాష్‌నగర్ కాలనీకి చెందిన రియా న్షిక (4)కు సోమవారం ప్రమాదవ శాత్తు తలలో పెన్ను గుచ్చుకున్నది. ఖ మ్మంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొ ందుతున్న చిన్నారి బుధ వారం మృతిచెందిం ది. యూకేజీ చదువుతున్న రియాన్షిక మం చంపై కూర్చొని నోట్స్ రాస్తూ ప్రమాదవశాత్తు కింద పడగా ఎడమ చెవి అగ్రభాగంలో తలలోకి పెన్ను దిగింది. రక్తస్రా వం కావడంతో తల్లిదండ్రు లు చిన్నారిని ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ దవా ఖానలో చేర్పించారు. పాపను పరిశీ లించిన వైద్యులు శస్త్రచికిత్స చేసి పెన్నును తొలగించారు. పరిస్థితి విష మించడంతో బుధవారం మృతిచెందింది.

నాలా కన్వర్షన్‌కు 8 వేలు లంచం

ఏసీబీకి చిక్కిన గోపాల్‌పేట తహసీల్దార్

శ్రీనివాసులు

గోపాల్‌పేట, జూలై 3: గోపాల్‌పేట తహసీ ల్దార్ శ్రీనివాసులు ఓ రైతు నుంచి రూ.8 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈ ఘటన బుధ వారం వనపర్తి జిల్లా గోపాల్‌పేటలో చోటుచే సుకున్నది. మహబూబ్‌నగర్ ఏసీబీ డీఎస్పీ కృష్ణగౌడ్ వివరాల ప్రకారం.. జింకలబీడు తండాకు చెందిన మూడావత్ పాండునా యక్ కోళ్లఫారం నిర్మిం చుకోవడానికి తన భార్య సౌందర్య పేరు మీద ఉన్న 15 గుంట ల వ్యవసాయ భూమిని నాలా(వ్యవసాయే తర భూమి)గా మార్చాలని గత నెల 21న ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నాడు. నాలాగా మార్చేందుకు రూ.15 వేలు లంచం ఇవ్వాలని తహసీల్దార్ డిమాండ్ చేయగా.. రూ.8 వేలకు ఒప్పుకున్న పాండునాయక్ ఏసీబీ అధికారు లను ఆశ్రయించాడు. పథకం ప్రకారం బుధ వారం పాండునాయక్ తహసీల్దార్‌కు రూ.8 వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాం డెడ్‌గా పట్టుకున్నారు.

25 వరకు కవిత కస్టడీ పొడిగింపు

హైదరాబాద్, జులై 3 (నమస్తే తెలం గాణ): ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ సీబీఐ కోర్టు 25 వరకు పొడిగించింది. కవిత, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా కస్టడీ గడువు బుధవారమే ముగిసింది. దీంతో వీరిద్దరినీ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరుపరిచారు.

స్మోకింగ్ ఇలా మానేయండి!

- ***చికిత్స, కౌన్సెలింగ్‌పై తొలిసారి డబ్ల్యూహెచ్‌వో మార్గదర్శకాలు***
- ***స్వల్ప ఖర్చుతో మెడికేషన్, బిహేవియరల్ థెరపీపై సూచనలు***
- ***కౌన్సెలింగ్, డిజిటల్ సాధనాలు వాడాలని ప్రపంచదేశాలకు సలహా***

న్యూఢిల్లీ, జూలై 3: ధూమ పానం మాన్పించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డ బ్ల్యూహెచ్‌వో) తొలిసారి మార్గదర్శకాలను జారీచే సింది. పేద, మధ్యస్థాయి ఆదాయం గల దేశాలను దృష్టిలో ఉంచుకొని, అత్యంత తక్కువ వైద్య ఖర్చుతో 'ధూమపానం' నుంచి బయట పడే మార్గాలను ఇందులో వివరించింది. డిజిటల్ సాధనాలు, కౌన్సెలింగ్‌ను ఉప యోగించాలని ప్రభుత్వాలకు సూచిం చింది. ప్రపంచవ్యాప్తంగా వివిధ రకాల పొగాకు ఉత్పత్తులు (సిగరెట్లు, వాటర్ పైప్స్, సిగార్స్) వాడుతున్న దాదాపు 75 కోట్ల మందిని దృష్టిలో పెట్టుకొని, ఈ దురలవాటు నుంచి వారిని బయటపడే సేందుకు డబ్ల్యూహెచ్‌వో తొలిసారి గైడ్‌లై న్స్‌ను ప్రవేశపెట్టింది.

తక్కువ ఖర్చుతో అమలు

పొగతాగే అలవాటు మానాలనుకునే వారికి ముందుగా 'బిహేవియరల్ సపోర్ట్' అందించాలని పేర్కొ న్నది. అత్యంత తక్కువ ఖర్చుతో దీనిని అందజేయ వచ్చునని పేర్కొన్నది. వారె నిక్లైన్, నికోటిన్ రీప్లేస్‌మెంట్ థెరపీ, బ్యూప్రోపియాన్, సైటి సిన్.. మందులు చక్కటి ప్రభావం చూపుతాయని తెలిపింది. 'ఆరోగ్య కార్య కర్తలతో స్వల్పకాలంపాటు కౌన్సెలింగ్ ఇప్పించాలి. ఫోన్ ద్వారా కౌన్సెలింగ్ తీసుకురావాలి. ప్రవర్తనలో మార్పునకు సహకరించాలి. అలాగే ఫోన్ ద్వారా టెక్స్ మెసేజ్‌లు పంపాలి. స్మార్ట్‌ఫోన్ యాప్స్, ఇంటర్నెట్ కార్యక్రమాలతో వారికి సాయం చేయాలి' అని సూచించింది.

దేశంలో టైర్ల సంక్షోభం!

- **మార్కెట్లో భారీగా పడిపోయిన రబ్బర్ నిల్వలు**
- **హీవియా చెట్లను ఎడాపెడా నరికేయడంతో కష్టాలు**
- **సింథటిక్ మెటీరియల్‌కు డిమాండ్.. భారీగా రేటు**
- **సత్వర చర్యలు తీసుకోకుంటే కష్టమంటున్న ఆటోమోటివ్ టైర్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్**

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జూలై 3 (నమస్తే తెలం గాణ): దేశంలో టైర్ల సంక్షోభం తీవ్ర స్థాయికి చేరింది. గోదాముల్లో సహజ రబ్బరు నిల్వలు గతంలో ఎన్నడూ లేనంతస్థాయిలో పడిపోవ డంతో తయారీ ప్లాంట్లలో టైర్ల ఉత్పత్తి దాదా పుగా నిలిచిపోయే పరిస్థితి వాటిల్లింది. ఇది ఇలాగే కొనసాగితే వాహనాల టైర్ల ధరలు భారీగా పెరిగిపోయే ప్రమాదమున్నదని దేశీయ వాహన తయారీదారు సంఘం ఆటో మోటివ్ టైర్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియే షన్ (ఆత్మ) ప్రతినిధులు వెల్లడించారు. టైర్ల ఉత్పత్తి, సరఫరాలో అంతరాయాన్ని పూడ్చ డానికి రబ్బర్ బోర్డు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎందుకీ సంక్షోభం?

ప్రకృతిసిద్ధంగా లభించే రబ్బర్ (నేచురల్ రబ్బర్) ద్వారానే దేశంలోని 70 % వాహన టైర్లు తయారవుతున్నాయి. హీవియా చెట్ల ద్వారా లభిస్తున్న రబ్బర్‌తోనే ప్రధాన కంపెనీ లన్నీ టైర్ల ఉత్పత్తులను చేపడుతున్నాయి. అయితే, ఇటీవలి కాలంలో ఆ చెట్ల నరికివేత పెరిగిపోవడంతో సహజ రబ్బరు ఉత్పత్తి భారీగా పడిపోయింది. ఇదే సమయంలో దేశీయ వాహన టైర్ల ఆర్డర్లు 5 శాతం మేర పెరి గాయి. దీంతో టైర్ల సంక్షోభం నెలకొన్నది. టైర్ల ఉత్పత్తికి 14 లక్షల టన్నుల రబ్బర్ అవసరమ వుతుండగా, గోదాముల్లో ప్రస్తుతం 3.7 లక్షల టన్నుల రబ్బర్ నిల్వలు మాత్రమే ఉన్నట్టు రబ్బర్ బోర్డ్ వర్గాలు తెలిపాయి. సహజ రబ్బ రుకు కొరత ఉండటంతో టైర్ల తయారీకి సింథ టిక్ రబ్బర్‌ను కొన్ని కంపెనీలు వినియోగిస్తు న్నట్టు సమాచారం. దీంతో సింథటిక్ రబ్బర్ మెటీరియల్‌కు డిమాండ్ పెరిగి.. అంతిమంగా టైర్ల ధరలు కూడా భారీగా పెరుగొచ్చని నిపు ణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమ యంలో తయారీలో సింథటిక్ మెటీరియల్‌ను అధిక మోతాదులో వాడితే టైర్ల నాణ్యత దెబ్బ తింటుందని, ఇది ప్రమాదాలకు కారణం కావొచ్చని అభిప్రాయపడుతున్నారు.

తయారీ ప్లాంట్లు మూతబడొచ్చు!

సహజ రబ్బరు లభ్యత దేశీ యంగా భారీగా పడిపోయింది. దీంతో టైర్ల తయారీ పరిశ్రమకు అవసర మైన ముడి సరుకు సరఫరా జరుగట్లేదు. ఇది ఇలాగే కొనసాగితే, తయారీ ప్లాంట్లు మూతబడుతాయి. దేశంలో టైర్ల సంక్షోభం ఏర్పడుతుంది. ఈ సమస్యను రబ్బర్ బోర్డు వెంటనే పరిష్కరించాలి.

- రాజీవ్ బుధ్‌రాజా, డైరెక్టర్ జనరల్, ఆత్మ

అద్వానీకి మళ్లీ అస్వస్థత

న్యూఢిల్లీ: బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వానీని మళ్లీ అస్వస్థతకు గురయ్యారు. బుధవారం రాత్రి 9 గంటలకు ఆయ నను అపోలో హాస్పిటల్‌లో చేర్పించి నట్లు సమాచారం. న్యూరాలజీ విభాగం వైద్యులు ఆయనను పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తున్నది. అద్వానీ ఆరోగ్యం నిలక డగా ఉందని, వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని తెలిసింది. ఆయన ఇటీవల అస్వస్థతకు గురికావడంతో ఎయిమ్స్‌లో చికిత్స పొంది డిశ్చార్జి అయ్యారు.

కేజ్రీవాల్ కస్టడీ పొడిగింపు

న్యూఢిల్లీ: ఢిల్లీ సీఎం, ఆప్ చీఫ్ అర వింద్ కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీని ఈ నెల 12 వరకు పొడిగించారు. మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరో పణలపై ఆయనను ఈడీ అరెస్ట్ చేసింది. ఇదే కేసులో సీబీఐ కూడా ఆయనను అరెస్ట్ చేసింది. తీహార్ జైలులో ఉన్న ఆయనను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా స్పెషల్ జడ్జి కావేరీ బవేజా సమక్షంలో బుధవారం హాజరుపరిచారు. ఆయన జ్యుడిషియల్ కస్టడీని ఈ నెల 12 వరకు పొడిగిస్తూ జడ్జి ఆదేశాలిచ్చారు.

ఎన్ఎంసీ చీఫ్‌గా గంగాధర్

న్యూఢిల్లీ: నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) చైర్‌పర్సన్‌గా డాక్టర్ బీఎన్ గంగాధర్, మెడికల్ అసెస్‌మెంట్ అండ్ రేటింగ్ బోర్డ్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ సంజయ్ బెహరి నియమితులయ్యారు. క్యాబినెట్ నియామకాల కమిటీ బుధ వారం వీరి నియామకాలకు ఆమోదం తెలిపింది. డాక్టర్ గంగాధర్ గతంలో నేష నల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ డైరెక్టర్‌గా పని చేశారు. ఆయన ఎన్ఎంసీ అఫిసియే టింగ్ చైర్మన్‌గా గత ఏడాది సెప్టెంబరు నుంచి పని చేస్తున్నారు.

స్మార్ట్ సిటీలకు గడువు పొడిగింపు

న్యూఢిల్లీ: స్మార్ట్ సిటీస్ మిషన్ గడు వును వచ్చే ఏడాది మార్చి వరకు పొడి గించినట్లు కేంద్రం తెలిపింది. మొత్తం ప్రాజెక్టుల్లో 10% ప్రాజెక్టుల పనులు ప్రస్తుతం జరుగుతున్నాయని, వీటిని పూర్తి చేయడానికి గడువును పెంచాలని చాలా రాష్ట్రాలు కోరినట్లు వివరించింది.

గూగుల్ కంటే 10 రెట్లు అధిక సమాచారం

'భువన్' టూల్‌తో అద్భుతాలు సృష్టిస్తున్న ఇస్రో

న్యూఢిల్లీ: సమాచార వ్యాప్తి సామర్థ్యాలను పెంచుకోవడంలో ఇస్రో తన జియోపోర్టల్ 'భువన్' ద్వారా అద్భుత పురోగతిని సాధిస్తు న్నది. సామాజిక అవసరాల కోసం రూపొం దించిన ఈ టూల్.. ప్రపంచ సెర్చింజిన్ దిగ్గజం గూగుల్ కంటే 10 రెట్లు అధిక వివ రాలతో కూడిన సమాచారాన్ని వినియోగదా రులకు అందజేస్తున్నట్టు ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ ఇటీవల వెల్లడించారు. వ్యవ సాయం, పట్టణ ప్రణాళిక, విపత్తుల నిర్వ హణ లాంటి పలు రంగాలకు ఉపయోగపడే ఎంతో విలువైన సమాచారాన్ని 'భువన్' అందజేస్తున్నదని తెలిపారు. సమాచార లభ్య తను, వినియోగాన్ని పెంచేందుకు ఈ టూల్ తోపాటు భువన్-పంచాయత్, ఎన్‌డీఈఎం (నేషనల్ డాటా బేస్ ఫర్ ఎమర్జెన్సీ మేనేజ్ మెంట్) అనే మరో రెండు కొత్త టూల్స్‌ను ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. మెరుగైన డాటా సెట్లు, అనలిటికల్ టూల్స్‌ను సరఫరా చేయడం ద్వారా స్థానిక పాలనా వ్యవస్థల సాధికారతకు తోడ్పాటునందించాలన్న లక్ష్యంతో భువన్-పంచాయత్ టూల్‌ను రూపొందించామని, సవివరమైన జియోస్పే షియల్ డాటా ఆధారంగా గ్రామ పంచాయ తీలు మెరుగైన నిర్ణయాలు తీసుకునేందుకు ఈ టూల్ ఉపకరిస్తుందని వివరించారు.

మహిళను మింగేసిన కొండచిలువ

ఇండోనేషియాలో ఘటన • నెల వ్యవధిలో ఇది రెండోది

జకర్తా, జూలై 3: అనుమానాస్పద స్థితిలో అదృశ్యమైన 36 ఏండ్ల మహిళ విగతజీవిగా ఒక కొండ చిలువ కడుపులో కన్పించిన ఘటన సెంట్రల్ ఇండోనేషియాలో చోటు చేసుకుంది. దక్షిణ సల్వేసి ప్రావిన్స్‌లోని సిటెబా గ్రామంలో నివసించే సిరియాటి అనే మహిళ తన కుమారుడికి మందులు కొనడా నికి మంగళవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి కన్పించకుండా పోయింది. బంధువులు ఆమె కోసం వెతికినా ఆచూకీ లభించ లేదు. అయితే ఇంటికి 500 మీటర్ల దూరంలోని ఒక గ్రౌండ్‌లో ఆమె ప్యాంట్, చెప్పులు ఆమె భర్తకు లభించాయి. దానికి పది మీటర్ల దూరంలో ఒక పెద్ద కొండచిలువ కదల కుండా పడి ఉంది. అయితే అది బతికే ఉండ టమే కాక, దాన పొట్ట బాగా ఉబ్బి కన్పించ డంతో అనుమానించి అతను గ్రామస్తులను పిలిచాడు. వారి సాయంతో దాని పొట్టను చీల్చగా సిరియాటి మృతదేహం బయటప డింది. నెల క్రితం కూడా ఇదే ప్రాంతంలో ఇదే తరహా ఘటన చోటుచేసుకుంది. అలాగే గత ఏడాది పొలంలో పనిచేస్తున్న ఒక రైతును నాలుగు అడుగుల కొండచిలువ అమాంతం మింగేసింది.

మహారాష్ట్రలో జికా కలకలం

అప్రమత్తంగా ఉండాలని రాష్ర్టాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, జూలై 3: మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల్లో జికా వైరస్ కేసులు నమోదుకావటంతో కేంద్రం ఆయా రాష్ర్టాలను అప్రమత్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించాలని, ముఖ్యంగా గర్భిణు లకు పరీక్షలు జరపటంపై దృష్టిసారిం చాలని కేంద్ర ఆరోగ్య శాఖ రాష్ర్టాలకు సూచించింది. బుధవారం ఈ మేరకు అడ్వైజరీ జారీచేసింది. దోమల బెడద లేకుండా ప్రాంగణాలను పర్యవేక్షించ డానికి, దోమల నివారణ చర్యలు చేప ట్టేందుకు ఓ నోడల్ అధికారిని నియ మించాలని సూచించింది. డెంగ్యూ, చికెన్‌గున్యా మాదిరి జికా వైరస్ కూడా ఏడిస్ రకం దోమల ద్వారా మనుషు లకు సోకుతుంది. గర్భిణులకు ఈ వైరస్ సోకితే, వారికి పుట్టే పిల్లల్లో మెదడు ఎదుగుదల (మైక్రోసిఫాలే) దెబ్బతింటుంది. అంతేగాక బాధిత శిశు వుల్లో నరాల సంబంధిత సమస్యలు తలెత్తుతాయి.

విద్యుత్తు, గాలితో ఆహారం సృష్టి

- ***కొత్త ప్రొటీన్‌ను తయారుచేసిన ఫిన్‌లాండ్ కంపెనీ***
- ***ఇందులో మనుషులకు అవసరమయ్యే అన్ని పోషకాలు***

హెల్సింకి, జూలై 3: ప్రపంచంలో పెరిగిపో తున్న ఆహార కొరతకు సరికొత్త పరిష్కారాన్ని కనుగొన్నది సోలార్ ఫుడ్స్ అనే ఓ ఫిన్‌లాం డ్‌కు చెందిన స్టార్టప్ సంస్థ. ఈ కంపెనీ 'సొ లీన్' అనే ఒక ప్రొటీన్ పౌడర్‌ను తయారుచే సింది. ఈ పౌడర్‌ను మనుషులు ఆహారంగా తీసుకోవచ్చని ఈ కంపెనీ చెప్తున్నది. ఈ ప్రొటీన్ పౌడర్‌ను గాలి, విద్యుత్తును ఉపయో గించి తయారుచేయడం విశేషం. ఫిన్‌లాండ్ లోని నేషనల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన శాస్త్రవేత్తలతో కలిసి ఈ కొత్త ఆహారాన్ని కను గొన్నట్టు సోలార్ ఫుడ్స్ సీఈవో డాక్టర్ పసి వైనిక్కా తెలిపారు. హైడ్రోజెన్(హెచ్2), కార్బన్ డయాక్సైడ్ ద్వారా పెరిగే ఒక రకమైన సూక్ష్మ జీవితో ఈ ప్రొటీన్ పౌడర్‌ను తయారుచే సినట్టు చెప్పారు. విద్యుత్తు ద్వారా హెచ్2, గాలి ద్వారా కార్బన్ డయాక్సైడ్ అందించి ట్యాంకుల్లో ఈ సూక్ష్మ జీవిని పునరుత్పత్తి చేసి న్నట్టు తెలిపారు. ఈ సూక్ష్మ జీవినే ఎండబెట్టి పౌడర్ చేస్తా మని, పసుపు రంగులో ఉండే ఈ ప్రొటీన్ పౌడర్‌లో మానవ శరీరానికి కావాల్సిన అన్ని విటమిన్లు, అమినో యాసిడ్లు ఉంటాయని చెప్పారు. ఎండిన మాంసంలో ఉండే పోష కాలే దాదాపుగా ఇందులో కూడా ఉంటా యని తెలిపారు. పర్యావరణ మార్పుల వల్ల ప్రభావితమవుతున్న సంప్రదాయ ఆహార ఉత్పత్తి పద్ధతు లకు ఈ కొత్త ప్రక్రియ ప్రత్యామ్నా యంగా మారుతుందని ఈ సంస్థ ఆశా భావం వ్యక్తం చేసింది. ఎడా రులు, మంచు ప్రదే శాలు సహా ఎలాంటి కఠిన మైన వాతావరణ పరిస్థితుల్లోనైనా ఈ పౌడర్‌ను తయారుచేయవచ్చని తెలిపింది. మొక్కల ద్వారా చేసే ఆహార ఉత్పత్తితో పోలిస్తే కేవలం ఒక్క శాతం నీటితో, ఐదు శాతం భూవిస్తీర్ణంలో సొలీన్ ప్రొటీన్‌ను తయారుచేయవచ్చని ప్రకటించింది.

గతంలో రిమోట్ కంట్రోల్‌తో ప్రభుత్వాలు

- **రాజ్యసభలో సోనియాను ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యాఖ్యలు**
- **సభ నుంచి వాకౌట్ చేసిన ఇండియా కూటమి ఎంపీలు**

న్యూఢిల్లీ, జూలై 3: రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సంద ర్భంగా బుధవారం రాజ్యసభలో ప్రధాని మోదీ విపక్షాలపై మాటల దాడికి దిగారు. రిమోట్ కంట్రోల్‌తో గత ప్రభుత్వాలు నడిచే వంటూ సోనియాగాంధీని ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రధాని ప్రసంగిస్తుండగా, ఇండియా కూటమి సభ్యులు తమ తమ సీట్ల నుంచి లేచి నిలబడి నిరసనకు దిగారు. అనంతరం సభ నుంచి వాకౌట్ చేశారు. తర్వాత ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

రాజ్యసభ నిరవధిక వాయిదా

న్యూఢిల్లీ, జూలై 3: రాజ్యసభ బుధ వారం నిరవధికంగా వాయిదా పడింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇరు సభలను ఉద్దే శించిన చేసిన ప్రసంగంపై బుధవారం ధన్య వాద తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత సభను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. రాజ్యసభ 254వ సమావేశం జూన్ 27న ప్రారంభం కాగా, ప్రధాని మోదీ ధన్యవాద తీర్మానంతో ముగిసింది. లోక్‌సభ మంగళ వారమే నిరవధికంగా వాయిదా పడింది.